# দেশ

# 2003



**16 ఉత్తమ కథల సంకలనం**

# 2003

*

*సంపాదకులు*

**వాసిరెడ్డి నవీన్**

**పాపినేని శివశంకర్**

కథాసాహితి

# KATHA - 2003

*Collection of best Short Stories of the year 2003*

***Released***
*on 26th September 2004 at Visakhapatnam by*
***Dr. Kesava Reddy***

***Publication No - 14***

***Writers***
Ketu Vishwanatha Reddy, Molakalapalli Koteswara Rao, Kuppili Padma, Johnson Choragudi, Jatasri, Volga, Swamy, Bejjarapu Ravinder, Manchikanti Venkateshwara Reddy, Akkiraju Bhattiprolu, Sahiti, Katragadda Dayanand, N.V. Krishnaji, Rahmatulla, Gorusu Jagadeeshwar Reddy, Sa.Vem. Ramesh

***Editors***
**Vasireddy Naveen**
**Papineni Sivasankar**

***Cover***
Kalamkari Paintings : Thirtham Balaji
Design : Akshara Creators

***Publication***
***Katha Sahiti***
164, Ravi Colony, Trimulgherry
Secunderabad - 500 015.
Ph : 040-779 7691

***Copies available at***
**Visalandhra Book House,** Bank Street, Hyderabad and its Branches in A.P., **Prajashakthi Book House,** Chikkadpally, Hyderabad and its Branches in A.P., **Navodaya Book House,** Kachiguda, Hyderabad, **Navayuga Book House,** Sultan Bazar, Hyderabad, **Navodaya Publishers,** Eluru Road, Vijayawada, **Disa Pusthaka Kendram,** Chikkadpally, Hyderabad, **Mani Book Stall,** Sunday Market, Nellore,

Composed at **Akshara Creators,** Hyderguda, Hyd-29 Ph:23244088 & Printed at **Charita Impressions,** Azamabad Industrial Area, RTC X Road, Hyderabad Ph: 27678411

**Rs. 45**
**$ 5**

# కాలం ఆత్మహత్యల ఋతువుగా మారిన సందర్భంలో...

## వాసిరెడ్డి నవీన్

సాహితీ సృజన ఆషామాషీ వ్యవహారం కాదు. తమ కాలక్షేపం కోసమో లేదా పాఠకుల కాలక్షేపం కోసమో రచనలు చెయ్యటం ఇహ ఎంతమాత్రం చెల్లదు.

తెలుగుకథ పుట్టి 94 ఏళ్ళు అయింది. దానికో వారసత్వ లక్షణముంది. నిర్మాణం విషయం లోను, భాష విషయంలోనూ తెలుగుకథ ఎన్ని మార్పులకు గురైనా దాని స్వభావంలో మాత్రం పెద్ద మార్పు లేదు. సమకాలీన రాజకీయ సాంఘిక ఉద్యమాలకు మార్పులకు స్పందించటం దాని స్వభావం. తెలుగు కథను ఒక క్రమపద్ధతిలో అధ్యయనం చేస్తే ఆంధ్రదేశ రాజకీయ సామాజిక చరిత్ర దాదాపుగా అర్థమైపోతుంది.

ప్రస్తుత సమాజంలో మార్పులు చాలా వేగంగా వస్తున్నాయి. పైగా ఆ మార్పులు స్పష్టంగా కనిపించవు. మన వ్యక్తిత్వం సమూలంగా మారిపోయాక కానీ మనం కళ్ళు తెరవలేని స్థితి. ఎవరికివారు తమకు తెలియకుండా ఓ కొత్తలోకంలోకి నెట్టి వేయబడుతున్నారు. విభ్రమ గొలిపే ఈ కొత్తలోకం మనల్ని ఆలోచింపనీయదు. ఊపిరి తీసుకోనియ్యదు. అసలు మన మెక్కడ నిలబడి ఉన్నామో కూడా అర్థం కానియ్యదు. ఆధిపత్య సంస్కృతి మనమీద రుద్దబడు తోందని తెలిసేలోపే దాన్ని తలకెక్కించుకుని మనమే కీర్తిస్తున్న విచిత్ర స్థితి. మనం మన గురించి, మన సమాజం గురించి ఆలోచించే సంస్కృతి నుండి మనకు తెలీకుండానే దూరంగా జరిగిపోతున్నాం.

ఈ అర్థంకాని స్థితికి భిన్నంగా... అస్థిత్వవాద ఉద్యమాలు, గ్లోబలైజేషన్‌ని వ్యతిరేకించే క్రమంలో ప్రాంతీయతావాద ఉద్యమాలు, మూలాల్లోకి వెళ్ళి శోధించే ప్రయత్నాలు, ప్రాంతం, కులం, జెండర్ స్పృహలు ఒక్కుమ్మడిగా ముందుకొచ్చాయి. మరోవైపు దేశానికి మూలమైన గ్రామీణా ర్థికస్థితి శిథిలమైపోతున్న దశ. గ్రామీణ జీవితం అత్యంత సంక్షోభంలోకి కూరుకుపోయి కాలం ఆత్మహత్యల ఋతువుగా మారిపోయింది.

ఈ ఆధిపత్యవాద సంస్కృతి భారతీయతను సంతరించుకుని మానని గాయం గుజరాత్‌లా వెంటాడుతోంది. మైనారిటీల్లో అభద్రతాభావం పాదుకుపోయి అది వారి జీవితాల్లో భాగమై పోయింది. భిన్న సదృశ సమాజంలో మెజారిటీ కుండే బాధ్యతను మరిచిన సమాజం మైనారిటీ లపై చూపించే ఆధిపత్య అహంకార ధోరణి మైనారిటీలనే కాదు మొత్తం సమాజాన్నే ఛిన్నా భిన్నం చేసే ప్రమాదం అంచున మనమున్నాం.

దేశంలోని ఈ స్థితికి కొంచెం అటూ ఇటూగానే తెలుగు సమాజం ఉన్నా ఇక్కడి ప్రజా ఉద్యమాలు ప్రజలను నిత్య జాగరూకతతో ఉంచుతున్నాయి. కొంచెం కటువుగానే అయినా వాస్తవస్థితిని మొహం మీద గుద్ది మరీ చెప్తున్నాయి. అందుకే వచ్చే కథలూ కొంచెం కటువుగానే

ఉంటున్నాయి. మొత్తం మీద అయోమయ స్థితి నుండి నెమ్మదిగా బయటపడి ఈ సంక్లిష్ట స్థితిని విశ్లేషించే క్రమంలో కొత్త గొంతుకలు బలంగానే వినపడుతున్నాయి. అయినా మరింత నిశిత పరిశీలన, నిపుణత అలవడాల్సే ఉంది. ఇందుకు దోహదపడాల్సిన సాహితీచర్చలు దురదృష్టవశాత్తు ఎప్పుడూ పక్కదోవ పడుతూనే ఉన్నాయి.

*

ఈ సంకలనంలోని కథలన్నీ సూక్ష్మస్థాయిలో మన సమాజమే. బలమైన కొత్త గొంతులున్నాయి. నిపుణతను నింపుకున్న గతతరం కథకుల కథలూ ఉన్నాయి. ఈ మేలు కలయికను ఒక్కసారి పరిశీలిద్దాం.

***అమ్మవారి నవ్వు, సారీ జాఫర్, బా*** ఈ మూడు కథలు ఒకే విషయానికి చెందినవి. అయినా మూడు భిన్న కోణాల నుండి ముస్లింల జీవితాలను సమాజంలో వారి స్థితుగతుల్ని చర్చించిన కథలు. ఈ మూడు కథలు పరిశీలిస్తే గాయపడ్డవాళ్ళ మనసులు అర్థమౌతాయి. వారిని వెన్నాడుతున్న అభద్రతాభావం మనల్నీ వెంటాడుతూనే ఉంటుంది. అతి మామూలు విషయాలు, సంఘటనలు సైతం వారి మనోభావాలను దెబ్బ తీసేంతగా మారిన సున్నిత మైన స్థితిని మన కళ్ళకు కట్టినట్లు చూపించటం - వీటి ప్రత్యేకత. ***అమ్మవారి నవ్వు***లో ఏ కొంచెం బాలెన్స్ తప్పినా ఒక వర్గం కొమ్ము కాసే కథగా మారిపోయే ప్రమాదముంది. ***సారీ జాఫర్*** కథనం ఏమాత్రం కాస్త అటూఇటూ అయినా మరీ అతిగా మాట్లాడుతున్నారు అనిపించే అవకాశం ఉంది. రచయితలు కేతు విశ్వనాథరెడ్డి, ఓల్గా - ఇద్దరూ కథా నిర్మాణం విషయంలో అనుభవజ్ఞులు కావటంతో రావాల్సిన సమయంలో వచ్చిన మంచి కథలు అనిపించేట్లు రాయగలిగారు. గ్రామ నేపథ్యంలో ముస్లింల జీవన విధానాన్ని పలికించిన ***బా*** కథ చదువు తున్నంతసేపు గ్రామాలకు సైతం పాకిన అభద్రతాభావం కథంతా తొంగి చూస్తూనే ఉంటుంది.

ఆత్మీయ అనుబంధాలు, మానవ సమాజం మొత్తంలో మమతానురాగాలు ఇక్కడే విలసిల్లు తున్నాయా అనిపించే అపురూప దృశ్యాలు గ్రామీణ జీవితంలో నెమ్మదిగా కరువై పోతున్నాయి. ఈ జీవన సౌందర్యం దేశమంతా విస్తరించాల్సింది పోయి గ్లోబలైజేషన్ పుణ్యాన ఛిన్నాభిన్నమై పోయింది. ఈ బాధ, కోపం, ఆక్రోశం అంతా కసి రూపంలో ***తెల్లదయ్యం*** కథలో రూపు కట్టింది. కడుపు తరుక్కుపోయే బాధ, కసి అక్షరం అక్షరంలో కనబడుతుంది. ఇంత కసిని కథలోకెక్కించాలా అని ప్రశ్నిస్తే దానికి కొలబద్దలున్నాయా? అని చర్చించుకోవచ్చు.

వందలాది రైతుల ఆత్మహత్యలలో చేతివృత్తుల వారెందరని ఎవరూ లెక్కలు తియ్యలేదు. కానీ... కనీసం సగమైనా ఉండచ్చు. అందరం సమాజం ముందుకే నడవాలని కోరు కుంటాం. పట్టణాల్లో ఉండే ప్రతి సౌకర్యం గ్రామ ప్రాంతాలకి విస్తరించాలనే కోరుకుంటాం. అయితే ఈ క్రమంలో చేతివృత్తులన్నీ నాశనమైపోటం అవశ్యమా? వారి జీవనానికి మరో దారి లేదా? ఈ ప్రశ్నలకు మన సమాజ రూపకర్తల నుండి సమాధానమూ ఉండదు; అనువైన ప్రణాళికలూ ఉండవు. అందుకే ఈ కత్తికోత, కడుపుశోకం. ***అంతర్ముఖం, అలజడి*** కథలు చదివాక రెండు కన్నీటిబొట్లయినా రాలవూ? ***మిత్తవ*** కథలో కనబడే దృశ్యాలు, మన గ్రామసీమలవేనా? అని ఆశ్చర్యం కలిగే వాళ్ళు ఒక్కసారి వర్షాధార పంటలు మాత్రమే పండించగల గ్రామ ప్రాంతాలకు వెళ్తే అడుగడుగునా, ప్రతి మనిషి కళ్ళల్లో ***మిత్తవ*** కనబడుతుంది.

జీవితమంతా ఉత్తరపొద్దయిపోయినా దాని సౌందర్యాన్ని, ఆ బాల్య జ్ఞాపకాలను పట్టుకున్న అపురూపమైన కథ ***ఉత్తరపొద్దు***. ఈ కథ ఇంకా పసివాడని బాల్యజ్ఞాపకాల్లోకి లాక్కుపోదూ! ఆ జ్ఞాపకాల్ని నిలుపుకోవటంతోపాటు ఆ జీవనంలోని మాధుర్యాన్ని నిలుపుకోవాలనిపించదూ!

***నందిని, లివింగ్ టుగెదర్*** కథలు రెండూ పెనుమార్పులకు గురవుతున్న వివాహవ్యవస్థలోని భిన్న పార్శ్వాలను భిన్న కోణాల్నుండి చర్చించిన కథలు. ఈ కథలకు నేపథ్యాలు వేరువేరు ప్రాంతాలే అయినా అవి ఒకే సంస్కృతి, ఒకే వ్యవస్థ నుండి ఉద్భవించిన సమస్యల సమాహారం. ఈ రెండు కథలకూ ఉన్న సామాన్యాంశం నగరీకరణ. ఈ తరహా కథలపై చాలా చర్చ జరగాల్సి ఉంది.

గ్లోబలైజేషన్ తర్వాత ఏ వర్గమూ సుఖంగా లేదు. తాత్కాలికానందం ఉండవచ్చు. జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నామనే భ్రమలూ ఉండవచ్చు. అయితే జీవితం గడుస్తున్నకొద్దీ... మనం ఎటు ప్రయాణిస్తున్నదీ అర్థమవుతుంది.. ***వర్షపుజల్లులలో...*** కథ నుండి ***చీడ*** వరకు సాగుతున్న మన ప్రయాణమంతా ముళ్ళదారే. పైకి అంతా సజావుగానే ఉంటుంది. సంబంధాలన్నీ మామూలుగానే కనబడతాయి. అంత కత్తికోత, నిశ్శబ్ద హింస.

***స్వేదఫలం, మట్టిపక్షులు*** - రెండు కథలూ ఒకే విషయానికి రెండు కోణాలు. ***స్వేదఫలం***లో మూడుతరాల నుండి బానిసగా బతకటాన్ని నిరసించినా ***మట్టిపక్షులు*** కథలో మరోతరం ఇంకా పనిలోనే ఉండి ఉండాల్సింది అని తర్కించినా రెండింటి వెనకా ఉన్నది తీవ్రవేదన. ఆ వేదనను ఒక కథ కఠోర జీవన సత్యం నుండి, మరో కథ అనంత వాస్తవాలను తరచి తరచి చర్చించడం ద్వారానూ ఆవిష్కరించాయి.

ఇంత బాధ, హింస, దుఃఖమూ, ఎడతెగని చర్చలూ, పోగొట్టుకున్న బాల్యాలూ, దారితెన్ను కానక కొట్టుమిట్టాడే జీవితాలూ ఎన్ని ఉన్నా - ఇదే సమాజం మనకి పోరాడే శక్తినీ ఇచ్చింది. ఆ పోరాట పటిమే ఇంకా మన సమాజాన్ని, సంబంధాలను సజీవంగా ఉంచగలుగుతోంది. గ్రామగ్రామాన ఓ ఝాన్సీలక్ష్మీబాయి ఉంటుంది. ఒక్క ఎకరం నేల కోసం జీవితమంతా పోరాటం సాగించిన సంఘటనలు అరుదైనవేమీ కాదు. బందగీ నుండి నేటి దాకా జరుగుతున్న చరిత్ర ఇదే. ఈ చరిత్ర కొనసాగింపే ***పోరుతల్లి*** కథ. ***లేడి చంపిన పులినెత్తురు*** కథలో ఓ గుడ్డివాడు తన అసాధారణ పోరాటపటిమతో, పట్టుదలతో పులిని హతమార్చటం అరుదైన సంఘటనే కావచ్చు. ఈ సంఘటనని మనం మన జీవితాలకు, సమాజానికీ అన్వయించుకుంటే సాధించలేనిదేముంది!

కొంతమంది రచయితల తొలి కథలివి. కానీ అలా అనిపించదు. కొన్ని కథల్లో ఇంకా నిర్మాణం బలంగా రావాలి. కథ ఇంకెంత మాత్రమూ సంఘటన కాదనే విషయాన్ని ఈతరం కథకులందరూ గ్రహించినా సత్యాన్ని ఆవిష్కరించటంలో తొట్రుపాటు పడుతూనే ఉన్నారు. నిరంతర అధ్యయనం, సమాజ గమన సూత్రాల్ని నిశితంగా పరిశీలించటం - అంతిమంగా నిజాయితీ ఇవే కథకులను, కథల్ని నిలబెట్టేవి.

*21 సెప్టెంబర్ 2004, హైదరాబాద్*

# మామాట

సమాజాన్నీ, దాని నడకను గుర్తెరిగి ఎందరో రచయితలు ఇవాళ కథలు రాస్తున్నారు. వాటిలో ఉత్తమమైన వాటిని ఎన్నిక చేసి ప్రతి సంవత్సరం ఇలా సంకలనాన్ని ప్రచురిస్తున్న సంగతి తెలుగు పాఠకులందరికీ విదితమే. ఈ క్రమంలో ఇది 14వది. తెలుగు సమాజాన్నీ, సాహిత్యాన్నీ అధ్యయనం చేయటానికి ఈ సంకలనాలు ఎంతగానో తోడ్పడతాయన్న నమ్మకం మాకుంది.

**కథ 90** నుండి ఇప్పటివరకు ఈ సంకలనాలు క్రమం తప్పకుండా ప్రచురించగలుగుతున్నామంటే అందుకు పాఠకుల ప్రోత్సాహమూ, ఆదరణే ప్రధాన కారణం. ఇప్పటికి 110 మంది రచయితల 191 కథలను ప్రచురించాం.

ప్రతి సంకలనంలోనూ కొత్త రచయితలు పరిచయమవుతూనే ఉన్నారు. ఈ సంకలనం పాత కొత్తల మేలు కలయిక.

తమ కథలను ప్రచురించడానికి అనుమతినిచ్చిన రచయితలకు, ఆయా పత్రికల్లో కథలకు బొమ్మలు వేసిన చిత్రకారులకు కృతజ్ఞతలు. తన 'అసమ్మతి'ని తెలియజేయటం వల్ల పి. రామకృష్ణగారి కథ **కరువు పీల్చిన మనుషులు** ప్రచురించలేకపోతున్నాం.

ఈ సంకలనం ముఖచిత్రానికి ఓ కథుంది... ఇది కలంకారీ చిత్రం. కలంకారీ చిత్రాల్లో సామాజికాంశాన్ని చూపించటం అరుదైన, కష్టమైన పని. కన్నీటి కడలిలా మారిన రైతు జీవితాన్ని ఈ పద్ధతిలో చిత్రించిన ప్రముఖ కలంకారీ చిత్రకారుడు శ్రీకాళహస్తికి చెందిన **తీర్థం బాలాజీ** గారికి కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నాం. ఈ విషయంలో సహకరించిన **ఆర్.ఎమ్. ఉమామహేశ్వర రావు**కీ కృతజ్ఞతలు.

చర్విత చర్వణం అనిపించినా ఒక్క విషయం మాత్రం వాస్తవం. ఈ సంకలనాలు ఇలా ప్రతి సంవత్సరం అందంగా తీసుకురాగలుగుతున్నామంటే, అందుకు ముఖ్య కారకులు **అక్షర క్రియేటర్స్ సీత, చరిత ఇంప్రెషన్స్ పరుచూరి సుబ్బయ్య**. ముద్రణకి ముందు ప్రతి చిన్న విషయంలోనూ సీత తీసుకునే శ్రద్ధ అందుకు పడే తపన, దాన్ని యథాతథంగా అచ్చులోకి తీసుకురావటానికి సుబ్బయ్య పడే ఆరాటం... మాటలకందనివి. కృతజ్ఞతలు చాలా చిన్నమాట.

ఎప్పుడూ ఆత్మీయంగా పలకరిస్తూ ముఖచిత్రాన్ని అందంగా ముద్రించి ఇచ్చే **కళాజ్యోతి ప్రెస్ బాపన్న**గారికి కృతజ్ఞతలు.

ఆంధ్రదేశంలోనే కాదు రాష్ట్రం బయట కూడా ఈ సంకలనాల ఆవిష్కరణ సభలను మరపురాని సాహితీ సమ్మేళనాలుగా నిర్వహిస్తున్న సాహితీమిత్రులందరికీ కృతజ్ఞతలు చెప్పుకోవటం మినహా మరేం చెయ్యగలం.

కథాసాహితి సంకలనాలను ఎంతో ఆసక్తిగా చదువుతూ వాటిపట్ల ఆదరాభిమానాలు చూపిస్తున్న దేశ విదేశాల్లోని అశేష పాఠకలోకానికీ... మమ్మల్ని ముందుకు నడిపిస్తూ మా తప్పొప్పులకు తాను కూడా బాధ్యత వహిస్తూ, అనుక్షణం వెన్నంటి ఉండి ప్రోత్సహించే **శివారెడ్డి**గారు, ఇంకా పెద్దలు **కాళీపట్నం రామారావు, వల్లంపాటి వెంకటసుబ్బయ్య, వేకూరి రామారావు, అల్లం రాజయ్య, భమిడిపాటి జగన్నాథరావు**-

వీరందరికీ వినమ్రంగా నమస్కరిస్తూ...

మీ

**కథాసాహితి**

# కృతజ్ఞతలు

ఈ సంకలనాలు ఇలా క్రమం తప్పకుండా, ఎంతో తక్కువ ధరతో వెలువడటానికి శాశ్వత ప్రాతిపదికన కొంత ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం ***(TANA)*** కి,

అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి నవనీతకృష్ణ గారికి,

తానా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న శ్రీ బండ్ల హనుమయ్య గారికి,

ఈ విషయంలో ఎంతో చొరవ తీసుకొని ఈ సంకలనాలను తమవిగా భావించి, అభిమానించే ఆత్మీయ మిత్రులు తానా ప్రచురణల కమిటీ ఛైర్ పర్సన్ శ్రీ జంపాల చౌదరి గారికి,

హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం.

# కథా క్రమం


| | | | |
|---|---|---|---|
| 1. | అమ్మవారి నవ్వు | ... కేతు విశ్వనాథ రెడ్డి | 1 |
| 2. | స్వేదఫలం | ... మొలకలపల్లి కోటేశ్వరరావు | 11 |
| 3. | వర్షపుజల్లులలో... | ... కుప్పిలి పద్మ | 27 |
| 4. | మట్టిపక్షులు | ... జాన్‌సన్ చోరగుడి | 41 |
| 5. | అంతర్ముఖం | ... జాతశ్రీ | 55 |
| 6. | సారీ జాఫర్ | ... ఓల్గా | 63 |
| 7. | తెల్లదయ్యం | ... స్వామి | 79 |
| 8. | పోరుతల్లి | ... బెజ్జారపు రవీందర్ | 87 |
| 9. | మిత్తవ | ... మంచికంటి వెంకటేశ్వర రెడ్డి | 97 |
| 10. | నందిని | ... అక్కిరాజు భట్టిప్రోలు | 113 |
| 11. | లివింగ్ టుగెదర్ | ... సాహితి | 131 |
| 12. | అలజడి | ... కాట్రగడ్డ దయానంద్ | 151 |
| 13. | లేడి చంపిన పులి నెత్తురు | ... ఎన్.వి. కృష్ణాజీ | 169 |
| 14. | బా | ... రహమతుల్లా | 179 |
| 15. | చీడ | ... గోరుసు జగదీశ్వర రెడ్డి | 189 |
| 16. | ఉత్తరపొద్దు | ... స.వెం. రమేశ్ | 203 |

కథలు - కథకులు - 14 సంకలనాల కథల సూచి 210

సంకలనాలు - ఆవిష్కరణలు 214

# అమ్మవారి నవ్వు

కేతు విశ్వనాథరెడ్డి



కార్తీకపు చలిగాలులు వీస్తున్నాయి. ఆకాశంలోని మబ్బుల రంగులు క్షణక్షణానికీ కదలికల్లో మారిపోతున్నాయి. దిశాంతరాళంలో తెలిమబ్బులు సంపెంగలూ, బియ్యం మల్లెల్లాగున్నాయి. ఊదా మబ్బులు డిసెంబరు పూలలాగున్నాయి. ఎరుపు డాలు, పసుపు డాలు మబ్బులు కుంకుమచెండు మల్లెల్లాగా ఉన్నాయి. ఆకాశం కింది రకరకాల మొక్కలు గాలికి కదిలి ఊగుతున్నాయి. ఆ కదలికలో పూల విడివిడి రంగులు కలుస్తున్న కదంబ వర్ణం ఉంది.

పూల కయ్యల పక్క, వేరొక కయ్యలో వేసిన పుదీన, మాచుపత్రి, మరువం, దవనం, కంగమొగ్గెర పచ్చపచ్చగా మంద్ర వాసనల్ని వెదజల్లుతూ, పువ్వుల చీరకు పచ్చటి కొంగులా ఉన్నాయి. గడ్డిపూలు తమ బూడిద రంగు ఎక్కడా అని ఆకాశం మబ్బుల్లో వెదుకుతూ, అటూ ఇటూ కదులుతున్నాయి.

ఆకాశంలో కదలిపోతున్న మబ్బుల్ని చూస్తూ, పూలతోటల సువాసనల గాలుల్ని పీలుస్తూ, నలుదిక్కుల్నీ పరికిస్తూ, ఇంకా వేడెక్కని సూర్యుని కింద గట్టు మీద జాగ్రత్తగా అడుగులు వేస్తూ వస్తున్న శంకరరెడ్డిని, పూలతోటలో ఉన్న జాఫర్ కొంత దూరాన్నుంచే గుర్తించాడు. ఆ పంచెకట్టునూ నడకనూ గుర్తించి,

"ఓయ్ శంకరన్నా! ఇట్లా... ఇట్లా రా తిన్నంగ" అని బిగ్గరగా పిలిచాడు.

శంకరరెడ్డి ఆదరాబాదరా అడుగులు వేశాడు. ఉల్లాసంతో జాఫర్ ఉండే సంపెంగల కయ్యలోకి అడుగుపెట్టాడు. కుడిభుజం మీది పై పంచెను సరిచేసుకుంటూ సరదాగా అన్నాడు "జాఫరూ! నీ అదృష్టమే అదృష్టం. పూలతోటలో నువ్వెట్లా కన్పిస్తుండావో చెప్పేదా? ఏపుగా ఎదిగిన రెండు దోసిళ్ళ వెడల్పుండే సన్‌ఫ్లవర్ మాదిరుండావు."

"అబ్బో! నువ్వో అన్నా! ఇదుగో ఆకుపచ్చ అంచు తెల్లటి పంచెలో గన్నేరు పువ్వు మాదిరి ఉండావు" జాఫర్ నవ్వుతూ పొగిడాడు, మాటల్లో పోటీపడుతూ.

"జాఫరూ! పొగడ్తలోనన్నా నీ తోటలోని ఏ పువ్వుతోనో పోల్చగూడదా?" శంకరరెడ్డి చెణికాడు.

"శంకరన్నా! నిన్ను ఈశ్వరుడికి ఇష్టమైన పువ్వుతో పోల్చినా, నువ్వేమో మన వెలిభూముల రైతుల మాదిరి నన్ను పంటపువ్వుతో పోల్చినావు. సరికి సరా?"

"నువ్వేమీ మారలేదు జాఫరూ! మా దేవుళ్ళూ, వాళ్ళ ఇష్టాలూ కూడా నీకు తెలుసు" శంకరరెడ్డి బిగ్గరగా నవ్వాడు. శంకరరెడ్డి నవ్వుతో జాఫర్ జత కలిపాడు. "మరిచినా మరిచినా" అంటూ జాఫర్ చేతులు బార్లా చాపాడు. శంకరరెడ్డికి నవ్వు వచ్చింది. తానూ రెండు చేతులూ చాచాడు. ఒకరినొకరు మూడుసార్లు గుండెలు హత్తుకున్నారు.

జాఫర్ కుశల ప్రశ్నలు వేశాడు. "శంకరన్నా! వదిన బాగుందా? నీ కొడుకు, వాడి పేరేమి... ఆ హరీశ్వర్ బాగున్నాడా? ఇంజనీరింగు పూర్తి అయి ఉండాలే. అమెరికాకు పోవాలని ఉండాడా? ఉద్యోగంలో చేరినాడా? పెద్దమ్మ ఈశ్వరమ్మ బాగుందా? ఈమధ్య పెదనాయన కాలం చేసినాడని విన్నా. నందలూరు స్కూల్లో టెన్త్‌లో మన క్లాస్‌మేట్ సుబ్బానాయుడు చెప్పినాడు ఆ సంగతి. నేనేమీ పరాయివాడినా? మరీ దూరాభారంలో ఉండానా? చెప్పి పంపకపోతే పాయలే. దివసానికి రమ్మని ఒక కార్డుముక్క వెయ్యకూడదా? పెదనాయన, మా నాయన ఒకరికొకరు ప్రాణం ఇచ్చుకునేవాళ్ళని నీకు తెలీదా? మనిద్దరి మాదిరే వాళ్ళు, మా నాయన చచ్చిపోయినాక రోజులు బాగుండకపోయి, నువ్వు వద్దంటున్నా ఈ పక్కలకు, ఈ పల్లెకు వచ్చినాం. మా అత్తా, మామా పోరు పెడితే. మన ఊరు వదిలి ఇక్కడకొచ్చి అయిదేండ్లయింది" జాఫర్ నిట్టూర్చాడు.

జాఫర్ ప్రతి మాటను గురించి ఆలోచిస్తున్న శంకరరెడ్డి ఉక్కిరిబిక్కిరయ్యాడు. "అంతా బాగుండారు. నాయన సంగతి తెలపకపోవడం తప్పే" అని ఒప్పుకున్నాడు. "కొడుకుకు స్టూడెంట్ వీసా రాలేదు. సివిల్ చేసి, ఏడాది కంప్యూటరు కోర్సులు చేసి హెచ్1బి అనేసరికి అమెరికాలో అవకాశాలు సన్నగిల్లినాయి. ఇప్పుడు కెనడా ప్రయత్నాల్లో, ఆ దిగులులో ఇప్పుడు..." చెప్పలేక పోయాడు.

ఆ క్షణానికి కడుపులో రాని ఉత్సాహాన్ని పైకి తెచ్చుకొని కుశలప్రశ్నలు వేశాడు. "మా మరదలు జరీనా ఎట్లా ఉంది? ముసలమ్మ బాగుందా? ఆడపిల్లోళ్ళు ముగ్గురి పెండిండ్లు చేసినావు. కూతుర్లూ, అల్లుళ్ళూ సౌదీలో సుఖంగా ఉన్నారా? ఆ రకంగా నువ్వు అదృష్టవంతుడివి."

"శంకరన్నా! ఎవరి బతుకులు వాళ్ళవి. ఎవరి నసీబులు వాళ్ళవి" జాఫర్ గొంతు వణికింది.

ఆ కలవరపాటును శంకరరెడ్డి గుర్తించి ఆత్రంగా అడిగాడు. "ఏంది అట్లా మాట్లాడతావు? ఏమైంది?"

జాఫర్ మాట మార్చాడు. "ముందు నువ్వింత హఠాత్తుగా వచ్చిన సంగతి చెప్పు. రెండేండ్ల యింది మనం కలవక. మీ ఊర్లో మల్లా కొత్త గలాటాలేమన్నా నెత్తికి చుట్టుకున్నాయా? నేను నా మనుషుల్ని తీసుకురావాల్నా? నీ కోసం ఏం చెయ్యాలన్నా సరే చేస్తా..."

జాఫర్ ప్రేమకు శంకరరెడ్డి చలించిపోయాడు. కొన్ని నిమిషాలు గతంలోకి జారుకున్నాడు.

పదేళ్ళ కిందట, తన తండ్రి మీద నాటుబాంబులతో, వేటకొడవండ్లతో జరగబోయిన దాడిని పసిగట్టి, చాకచక్యంగా జాఫర్ తండ్రి ఇమాం తప్పించినాడు. అప్పుడు విన్న దృశ్యాలు శంకరరెడ్డి మనసులో కదిలాయి. ఇమాంసాబు బొడ్డులో దాచుకున్న నాటు పిస్తోలుతో తన తండ్రిని ప్రమాదాన్నుంచి ధైర్యంగా తప్పించినాడని అప్పట్లో జనం చెప్పుకున్నారు. తన తండ్రే ఊర్లో కక్షలూ కార్పణ్యాలూ ఎందుకని ఎదుటి పార్టీ వాళ్ళతో రాజీ అయింది గుర్తుకొచ్చింది. ఈ పదేండ్లలో గ్రామ రాజకీయాలు మారినాయి. కాలం మారిపోయింది. ఇమాం సాబు చనిపోయినాడు. జాఫర్ కుటుంబం తో రాజంపేట పక్కల పల్లె చేరినాడు. కొత్తరకం బతుకుతెరువు వెతుక్కుంటూ...

“ఏంది శంకరన్నా! ఆలోచనలో పడినావు. నేనడిగిందానికి చెప్పు?”

“అదేం కాదు జాఫర్. ఊర్లో ఏ గలాటాలూ లేవు. ఇక్కడికి మా చిన్నాయన కూతురు పెండ్లి విషయంగా వచ్చినా.”

“ఏ చిన్నాయనా? నారదుడు చిన్నాయనా? రేడియో చిన్నాయనా?”

జాఫర్ ప్రశ్నకు శంకరరెడ్డికి తెగ నవ్వు వచ్చింది. తన తండ్రి హయాంలో తంటాలు పెట్టి, తమాషా చూసే చిన్నాయనను నారదుడనీ, అక్కడి ఇక్కడి వార్తలు చేరవేసే చిన్నాయనను రేడియో అనీ నలువురూ చాటుగా అనుకుంటున్నది జాఫర్‌కింకా గుర్తుందన్నమాట. “కాదులే, కాదులే” అంటూ శంకరరెడ్డి పొర్లిపొర్లి నవ్వాడు.

”ఇంకెవరు?” జాఫర్ గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తూ అన్నాడు.

“మా నాలుగో అబ్బ హుసేన్ రెడ్డి – నీకు జ్ఞాపకమే గదా! మా జేజి పక్కీరమ్మ జ్ఞాపకం ఉందా? వాళ్ళ రెండో కొడుకు, వెంకటస్వామిరెడ్డి. ఆయన కూతురు పెండ్లి.”

“చంపినావు పో! ఆయన తెలీకేమి? మనకు వయసు వచ్చేసరికే కర్ణాటక వైపు కాంట్రాక్టు లకు పోయినాడు. ఆయనేనా? ముందు కాంగ్రెస్‌లో ఉన్నాడు. తర్వాత తెలుగుదేశంలో చేరినాడు. ఇప్పుడు సంగతి...”

“అవు. ఆయనేలే. మన కుటుంబానికి ఏదో ఒక సాయం చేస్తానే ఉండాడు. ఇప్పుడు మండలా ధ్యక్షుడు. మంచి పలుకుబడి సంపాదించుకున్నాడు. ఆయన కూతురు పెండ్లి. ముప్ఫయి లక్షల కట్నమిస్తున్నాడు. తెలంగాణ సంబంధం. వరంగల్ పక్క పల్లె వాళ్ళది. పిల్లోడు అమెరికాలో ఉన్నాడు. మన పిల్ల ఇంజనీరే గదా...”

“ఆ సంగతులు గొప్పగా చెప్తా ఉండావు. ఇంతకూ నేనూ, నువ్వూ చెయ్యాల్సింది ఏం ఉంది?” జాఫర్ అసహనంగా అడిగాడు.

“పెండ్లి పనులు కొన్ని నా వంతు. వాటిల్లో నువ్వు చేసే పని ముఖ్యమైంది. ఈమధ్య ఒక సెట్టిగారి పెండ్లికీ, ఇంకా ఎవరివో పెద్దాసాముల పెండ్లిండ్లకూ నేను పోయినాలే. ఆ పెండ్లి మంట పాలు ఎవరు కట్టినారని అడిగినా. ‘పూల జాఫరు’ పేరూ, ఊరూ చెప్పినారు. మనోడే అని తెగ సంతోషపడినా. ఇప్పుడు నేనొచ్చినా, ఆ పని నెత్తిమీద వేసుకొని, నీతోనే చెయ్యించాలని.”

జాఫర్ ఆ మాటలకు పొంగిపోయాడు.

“పెండ్లి మంటపం, హాలు, బయట అలంకరణ అంతా నీ చేతుల మీదనే సాగాల. చూసి నోళ్ళు అదిరిపోవాల. వెంకటస్వామిరెడ్డికి మన కథంతా చెప్పలేదులే. పెండ్లిలో దిమ్మ తిరిగిపోయేటట్లు చేద్దామని, చేస్తామని...”

“పెండ్లెప్పుడు?”

“వారం రోజులుంది. నవంబరు 24.”

“ఎక్కడ?”

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=117**